# విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్

## పత్రిక ప్రకటన

## పండ్లు మరియు పూల వ్యాపారులకు ట్రాఫిక్ పోలీసుల సన్మాన కార్యక్రమం

ది.08.03.2017 ఉదయం శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్. డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, శ్రీ టి.వి. నాగరాజు, అడిషనల్ డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ మరియు శ్రీ డి. శ్రావణ్ కుమార్, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ మరియు ట్రాఫిక్ అధికారులు విజయవాడ సిటీలోని అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిదిలో పండ్లు మరియు పూల వ్యాపారులు చేస్తున్న 11 మంది మహిళకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా డి.సి.పి. ట్రాఫిక్ వారి కార్యాలము నందు సన్మాన కార్యక్రమం నిర్వహించినారు.

ఈ సందర్భముగా శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్. డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్ మాట్లాడుతూ విజయవాడ నగర ప్రజలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ సిటీలో అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ల పరిదిలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా నిర్దేశిత ప్రాంతములలో వ్యాపారములు చేస్తున్న 11 మంది మహిళలను గుర్తించమన్నారు. చిన్న చిన్న వ్యాపారములను చేసుకుంటూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని అన్నారు. వీరి జీవితాలను అందరు ఆదర్సముగా తీసుకొని తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు.

విజయవాడ సిటీ ట్రాఫిక్ విబాగము నందు పనిచేస్తున్న మహిళా పోలిసు సిబ్బందిని సన్మానించారు. పోలీస్ సిబ్బంది తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, దీనికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖా ప్రోత్సహాకాలను అందిస్తుంది అన్నారు. విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్ తరుపున అన్ని ఆటో యూనియన్ నాయకులతో మాట్లాడి ఈ రోజు మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. విజయవాడ సిటీ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణ మరియు ప్రమాదాల నివారణ దిశగా చేస్తున్న కార్యక్రమాలు సహకరించాలని కోరినారు.

@@@